www.aksharamtelugudaily.com

సుఫల అక్షరం

సామాన్యుడి అస్త్రం తెలుగు దినపత్రిక

అనుబంధ సంచిక

గురువారం 18 జూలై 2024 పేజీలు : 4

# డీవస్సీ పరీక్ష కేంద్రాల వద్ద 163 సెక్షన్

## పోలీస్ కమిషనర్ సునీల్ దత్



**ఖమ్మం/తల్లాడ (అక్షరంన్యూస్):** ఖమ్మం కమిషనరేట్ పరిధిలో జులై 18 నుంచి ఆగష్టు 5 వరకు జరిగే %ఖూజ% పరీక్షల నేపథ్యంలో అయా పరీక్ష కేంద్రాల వద్ద సెక్షన్ 163 చట్టం -2023 (భారతీయ నాగరిక్ సురక్షా సంహిత) అమలులో వుంటుందని పోలీస్ కమిషనర్ సునీల్ దత్ బుధవారం ఓ ప్రకటనలో తెలిపారు. ఖమ్మంలోని 6 పరీక్ష కేంద్రాలలో జులై 18 తేది నుండి ప్రతి రోజు రెండు సెషన్‌లలో, ఉదయం 9 నుండి 12మధ్యాహ్నం 2 నుండి 5 వరకు కమిషనరేట్ పరిధిలో నిర్వహించే పరీక్షా కేంద్రాల వద్ద ఉదయం 6గంటల నుంచి సాయంత్రం 6 వరకు సెక్షన్ 163 అంక్షాలు అమలలో ఉంటాయని, పరీక్ష కేంద్రాలకు 200 మీటర్ల దూరం వరకు ఐదుగురికి మించి గుంపులుగా వుండరాదని, ఏలాంటి సభలు, సమావేశాలు, ర్యాలీలకు, మైకులు, డిజేలతో ఉరేగింపులు, దర్నలు, ప్రచారాలు నిర్వహించరాదని పెర్కొన్నారు. ట్రాఫిక్ ఆంతరాయం కలగకుండా ట్రాఫిక్ పోలీసులు

మిగతా2 లో..

### మరో నాలుగు నెలల్లో

# ఒడిశా నైనీ బ్లాక్ ప్రారంభం కావాలి



- నిర్వాసిత గ్రామ ప్రజలకు మెరుగైన ఆర్ అండ్ ఆర్ ప్యాకేజీ సీఎస్ఆర్ పనులు, ఉపాధి అవకాశాలు కల్పించాలి
- కాలక్రమ ప్రణాళికతో ముందుకు సాగాలి
- అధికారులను ఆదేశించిన ఉప ముఖ్యమంత్రి భట్టి విక్రమార్క మల్లు
- ఎనర్జీ సెక్రటరీ శ్రీ రోనాల్డ్ రోస్, సింగరేణి సీఎండీ శ్రీ ఎన్.బలరామ్, స్పెషల్ సెక్రటరీ కృష్ణ భాస్కర్, ఇంధన శాఖ ఓఎస్డీ సురేందర్ రెడ్డి, జీఎం కో ఆర్డినేషన్ దేవేందర్ ఇతర అధికారులతో సుదీర్ఘ సమీక్ష

**ఖమ్మం/తల్లాడ (అక్షరంన్యూస్):** సింగరేణి సంస్థకు ఒడిశా రాష్ట్రంలో కేటాయించిన నైనీ బొగ్గు బ్లాక్ కు సంబంధించి ఇంకా మిగిలిన పనులు వేగంగా పూర్తి చేసి నాలుగు నెలల్లో గని నుండి బొగ్గు ఉత్పత్తి ప్రారంభించేలా ప్రణాళికాబద్ధంగా పనిచేయాలని రాష్ట్ర ఉప ముఖ్యమంత్రి, ఇంధన శాఖ మంత్రి భట్టి విక్రమార్క మల్లు సంబంధిత అధికారులకు దిశా నిర్దేశం చేశారు. మంగళవారం సచివాలయంలో నైనీ బొగ్గు బ్లాకు పై ఇంధన శాఖ కార్యదర్శి శ్రీ రోనాల్డ్ రోస్, సింగరేణి సంస్థ సీఎండీ ఎన్.బలరామ్, ఇతర అధికారులతో ఆయన సమగ్ర సమీక్ష నిర్వహించారు. ఈ బొగ్గు బ్లాక్ కు సంబంధించి ఇటీవలనే ఒడిశా రాష్ట్రంలో పర్యటించి ఆ రాష్ట్ర ముఖ్యమంత్రి మోహన్ చరణ్ మాఝితో చర్చించారు. అలాగే నిర్వాసిత గ్రామ ప్రజలతో, స్థానిక ఎమ్మెల్యే అగస్తి బెహరాతో కలిసి సహకారాన్ని కోరారు. ఈ నేపథ్యంలో నైనీ బొగ్గు బ్లాక్ నుంచి త్వరితగతిన ఉత్పత్తి ప్రారంభించడానికి రాష్ట్ర ప్రభుత్వం,సింగరేణి యాజమాన్యం తరపున తీసుకోవాల్సిన చర్యలు, కార్యాచరణపై సమీక్షా సమావేశాన్ని నిర్వహించారు. 135 ఏళ్ల సుదీర్ఘ చరిత్ర కలిగిన రాష్ట్ర ప్రభుత్వ సంస్థ అయిన సింగరేణి తొలిసారిగా తెలంగాణ వెలుపల చేపడుతున్న ప్రాజెక్టు కాబట్టి రాష్ట్ర ప్రభుత్వ, కంపెనీ ప్రతిష్టను పెంచేలా మైనింగ్ చేపట్టాలని, స్థానికుల సంక్షేమాన్నిదృష్టిలో ఉంచుకొని పనిచేయాలన్నారు. నైని బొగ్గు బ్లాక్ కు ఇప్పటికే అన్ని అనుమతులు లభించిన నేపథ్యంలో, సింగరేణికి ఆ రాష్ట్ర అటవీశాఖ ద్వారా బదలాయించిన 783.27 హెక్టార్ల అటవీ స్థలంలో చెట్ల లెక్కింపు, వాటి తొలగింపు, తదుపరి ఆ స్థలం అప్పగింత పై ఒడిశా ముఖ్యమంత్రి సానుకూలంగా స్పందించినందున ఆ రాష్ట్ర అటవీశాఖ తో నిరంతరం సంప్రదింపులు జరుపుతూ ఈ పనులు వేగంగా పూర్తయ్యేలా చొరవ చూపాలని ఆయన సింగరేణి సంస్థను ఆదేశించారు. ఇందుకోసం ప్రత్యేక అధికారిగా నైనీ జనరల్ మేనేజర్ కు బాధ్యతలు అప్పగించాలని సూచించారు. అలాగే ఏకైక నిర్వాసిత గ్రామ ప్రజలతో తాను, స్థానిక ఛెండిపడ ఎమ్మెల్యే శ్రీ అగస్తి బెహరా, స్థానిక ప్రజాప్రతినిధి ల తో చర్చించిన విధంగా స్థానికులకు పునరావాస పథకం, కార్పోరేట్ సామాజిక బాధ్యత కార్యక్రమాలు, గ్రామ యువతకు ఉపాధి అవకాశాలపై తగిన ప్రణాళికలు రూపొందించి అమలు చేయాలని ఆదేశించారు. అలాగే రాష్ట్ర ముఖ్యమంత్రి అంగీకరించిన విధంగా జరపడా నుంచి ఛెండిపడ వరకు గల ప్రస్తుత రోడ్డును విస్తరించడం, బలోపేతం చేయడం వంటి పనులు చేపట్టడంపై ఆ రాష్ట్ర ఆర్ అండ్ బి శాఖ

మిగతా2 లో..

# అర్హులైన రైతులందరికీ నేడు రూ. లక్షలోపు రుణమాఫీ

## వ్యవసాయ శాఖ అధికారులతో సమీక్ష సమావేశంలో కలెక్టర్ సందీప్ కుమార్ ఝా




**రాజన్న సిరిసిల్ల /వేములవాడ, (అక్షరం న్యూస్):** రాష్ట్ర ప్రభుత్వం ఆదేశాల మేరకు జిల్లాలోని అర్హులైన రైతులందరికీ రూ. లక్ష లోపు రుణాలు 23, 779 రైతుల కు మాఫీ చేయనున్నట్లు కలెక్టర్ సందీప్ కుమార్ ఝా వెల్లడించారు. రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా చేపట్టిన రైతు రుణమాఫీ పథకం అమలుపై జిల్లా సమీకృత కార్యాలయాల సముదాయంలోని కాన్ఫరెన్స్ హాలులో బుధవారం వ్యవసాయ శాఖ అధికారులతో సమీక్ష సమావేశంనిర్వహించారు.

# వీధి కుక్కల స్వైర విహారం



- రెండేళ్ల బాలుడు మరణం
- కొన్ని నెలలుగా చెపుతున్నా పట్టించుకోని అధికారులు
- ఫలితంగా నిహాన్ అనే రెండేళ్ల బాలుడు మృతి
- ఈ పాపం ఎవరిది ఓట్లేసి గెలిపించిన ప్రజలదా, పాలకులదా అధికారులదా ???






**అక్షరంన్యూస్, జవహర్ నగర్ :** వీధి కుక్కల దాటికి రెండేళ్ల బాలుడు మృతి చెందిన ఘటన జవహర్ నగర్ పోలీస్ స్టేషన్ పరిధిలో చోటుచేసుకుంది. కుటుంబ సభ్యులు పోలీసులు తెలిపిన వివరాల ప్రకారం. జవహర్ నగర్ పరిధిలోని వికలాంగుల కాలనీలో వీధి కుక్కలు వీరంగం సృష్టించాయి. ఇంటి బయట ఆడుకుంటున్న రెండేళ్ల బాలుడు నిహాన్ పై వీధి కుక్కలు విచక్షణా రహితంగా దాడి చేయడంతో బాలుడు తీవ్రంగా గాయపడ్డాడు. వీధి కుక్కల దాడిలో బాలుడి

మిగతా2 లో..

# ఆసుపత్రి ప్రాంగణాన్ని పరిశుభ్రంగా ఉంచాలి



- జిల్లా కలెక్టర్ కోయ శ్రీ హర్ష
- జిల్లా ఆసుపత్రిలో పూర్తిస్థాయిలో దంత సేవలు అందించాలి
- ఆప్తామాలజిస్ట్ మైక్రోస్కోప్ ఏర్పాటుకు ప్రతిపాదనలు సమర్పించాలి
- రోగులకు అందించే మందుల వివరాలు పూర్తి స్థాయిలో ఈ-అవషధీలో నమోదు
- జిల్లా ఆసుపత్రిని ఆకస్మికంగా తనిఖీ చేసిన జిల్లా కలెక్టర్

**పెద్దపల్లి ప్రతినిధి, అక్షరం న్యూస్:** జిల్లా ఆసుపత్రి ప్రాంగణం పరిసరాలు పరిశుభ్రంగా ఉంచుకోవాలని, ప్రజలకు పూర్తి స్థాయిలో వైద్య సేవలు అందించాలని జిల్లా కలెక్టర్ కోయ శ్రీ హర్ష అన్నారు. బుధవారం జిల్లా కలెక్టర్ కోయ శ్రీ హర్ష పెద్దపల్లి జిల్లా ఆసుపత్రిని ఆకస్మికంగా తనిఖీ చేశారు. జిల్లా ఆస్పత్రిలో ఉన్న బ్లడ్ బ్యాంక్, ఫార్మసీ విభాగం, కంటి వైద్య విభాగం, దంత వైద్య విభాగం, టాయిలెట్లు, జనరల్ వార్డ్ లను కలెక్టర్ పూర్తి స్థాయిలో పరిశీలించారు. ఈ సందర్భంగా లిజిల్లా కలెక్టర్ కోయ శ్రీ హర్ష మాట్లాడుతూ,లి జిల్లా ఆస్పత్రిలో సిబ్బంది కొరత

మిగతా2 లో..

# మరో నాలుగు నెలల్లో ఒడిశా నైనీ బ్లాక్ ప్రారంభం కావాలి



(మొదటి పేజీ తరువాయి)

సమన్వయం చేస్తూ త్వరితగతిని పూర్తి చేయడానికి చొరవ చూపాలని కోరారు. అలాగే హై టెన్షన్ విద్యుత్తు లైను ను వెంటనే నిర్మించే విధంగా ఆ రాష్ట్ర విద్యుత్ శాఖ తో సంప్రదిస్తూ ముందుకు సాగాలని కోరారు. అలాగే పునరావాస, నష్టపరిహారం అంశాలపై చర్చించే ఆర్.పి.డి.ఏ.సి. మీటింగ్ ను అతి త్వరగా పూర్తి చేసుకోవాలని సూచించారు. నైనీ బొగ్గు బ్లాక్ నుండి ఉత్పత్తి ప్రారంభానికి ఇంకా పూర్తి కావలసి ఉన్న మరికొన్ని పనులపై కూడా

ఆయన అంశాల వారీగా చర్చించారు.

2015 లో సింగరేణికి నైనీ బొగ్గు బ్లాక్ ను కేటాయించినప్పటికీ గడచిన ప్రభుత్వ నిరాసక్తత వల్ల ఇప్పటికీ బొగ్గు ఉత్పత్తి ప్రారంభం కాలేదని, అయితే సింగరేణి పై రాష్ట్ర ప్రభుత్వానికి ఉన్న ప్రత్యేక చొరవ కారణంగా తాను స్వయంగా ఒడిశా రాష్ట్రం వెళ్లి ఆ రాష్ట్ర ముఖ్యమంత్రితో అన్ని సమస్యల పరిష్కారానికి చర్చించడం జరిగిందన్నారు. నైనీ నుండి బొగ్గు ఉత్పత్తికి ఇప్పుడు పూర్తి సానుకూల పరిణామాలు నెలకొన్న నేపథ్యంలో నిర్ణీత కాలక్రమ ప్రణాళికను రూపొందించుకుని పనులు పూర్తి చేయాలని స్పష్టం చేశారు. అలాగే రోజువారీగా నిర్దేశించుకున్న పనుల ప్రగతి పై సమీక్ష నిర్వహించాలని ఆదేశించారు.

సమావేశంలో సంస్థ సీఎండీ శ్రీ ఎన్.బలరామ్ మాట్లాడుతూ.. బొగ్గు బ్లాకు పై ప్రత్యేక శ్రద్ధ చూపి మిగిలిన అన్ని సమస్యలకు పరిష్కారం చూపిన రాష్ట్ర ఉప ముఖ్యమంత్రి శ్రీ భట్టి విక్రమార్క మల్లుకు సింగరేణి సంస్థ తరఫున ప్రత్యేక ధన్యవాదాలు తెలియజేశారు. సమావేశంలో సూచించిన ప్రకారం ప్రతి పనికి నిర్దేశిత కాలపరిమితిని విధించుకొని పూర్తి చేస్తామని, ఈ ఏడాది అక్టోబరు నుంచి బొగ్గు ఉత్పత్తి ప్రారంభానికి శక్తి వంచన లేకుండా కృషి చేస్తామని వివరించారు.

# ఆసుపత్రి ప్రాంగణాన్ని పరిశుభ్రంగా ఉంచాలి

(మొదటి పేజీ తరువాయి)

ఉంటే వెంటనే తాత్కాలిక ప్రాతిపదికన నియామకం చేసేందుకు ఫైల్ పెట్టాలని కలెక్టర్ సూచించారు.

జిల్లా ఆసుపత్రి పారిశుధ్యం అంశంలో కొంత అసంతృప్తి వ్యక్తం చేసిన కలెక్టర్ రెగ్యులర్ గా టాయిలెట్లను శుభ్రం చేయాలని, ఆసుపత్రి ప్రాంగణాన్ని పరిశుభ్రంగా ఉంచాలని, డ్రైయినేజిలో ఏదైనా ఇబ్బందులు ఉంటే వెంటనే సంబంధిత ఇంజనీర్లకు తెలియజేసి మరమ్మత్తు ప్రతిపాదనలు సమర్పించాలని కలెక్టర్ సూచించారు.

ఆసుపత్రి పారిశుధ్య కాంట్రాక్టర్ కు వెంటనే మెమో జారీ చేయాలని, పారిశుధ్య కార్మికులు రెగ్యులర్ గా వచ్చి ఆస్పత్రి ప్రాంగణాన్ని శుభ్రం చేయని పక్షంలో వారిని వెంటనే విధుల నుంచి తొలగించాలని కలెక్టర్ అధికారులను ఆదేశించారు.

జిల్లా ఆసుపత్రి ఆపరేషన్ విభాగంలో అవసరమైన ఆప్తమాలజిస్ట్ మైక్రోస్కోప్ ఏర్పాటుకు వెంటనే ప్రతిపాదనలు సమర్పించాలని కలెక్టర్ తెలిపారు. జిల్లా ఆస్పత్రిలో ఇద్దరు దంత వైద్యులు అందుబాటులో ఉన్నందున జిల్లా ప్రజలకు పూర్తి స్థాయిలో ప్రభుత్వ ఆసుపత్రిలో దంత వైద్య సేవలు అందుబాటులో ఉండాలని కలెక్టర్ పేర్కొన్నారు.



జిల్లా ఆసుపత్రికి వచ్చే రోగులకు అందించే మందుల చిట్టీలు, వారికి సరఫరా చేసిన మందుల వివరాలు పూర్తి స్థాయిలో ఈ- అవషదీలో నమోదు చేయాలని కలెక్టర్ సూచించారు. ఆసుపత్రిలో రోగులకు అందించే డైట్ వివరాలను ఆర్.ఎం.ఓ రెగ్యులర్ గా మానిటర్ చేయాలని,రోగులకు ప్రతి రోజు గుడ్లు, నాణ్యమైన భోజనం అందించాలని కలెక్టర్ ఆదేశించారు.

ఆకస్మిక తనిఖీ సమయంలో ప్రభుత్వ ఆసుపత్రిలో జిల్లా ఆసుపత్రి సూపరింటెండెంట్ డాక్టర్ రమాకాంత్, వైద్య అధికారులు, సంబంధిత అధికారులు, తదితరులు ఉన్నారు.

## వీధి కుక్కల స్వైర విహారం

(మొదటి పేజీ తరువాయి)

ఒంటిపై తీవ్ర గాయాలు కావడంతో హుటాహుటిన జవహార్ నగర్ లోని మీనాక్షి ఆసుపత్రికి తరలించారు. డాక్టర్లు చూసిన అనంతరం పరిస్థితి విషమంగా ఉందని తెలుపడంతో, ఎస్ రావు నగర్ లోని అంకూర్ ఆసుపత్రికి తీసుకెళ్లారు. అక్కడ కూడా సీరియస్ గా ఉందని డాక్టర్లు తెలపడంతో గాంధీ ఆసుపత్రికి తీసుకెళ్లారు. నిహాన్ ఆరోగ్య పరిస్థితి విషమంగా ఉన్నట్లు ఒంటిపై అనేక చోట్ల కుక్కలు దాడి చేయడంతో శరీరం ఇన్ఫెక్షన్ కు గురైందని వైద్యులు తెలిపారు. చికిత్స పొందుతూ రాత్రి 12 గంటల సమయంలో నిహాన్ మృతి చెందాడని డాక్టర్లు తెలిపారు.

వీధి కుక్కల బెడద ఉందని పలుమార్లు మున్సిపల్ అధికారులకు చెప్పినప్పటికీ పట్టించుకోవడం లేదని స్థానికులు తీవ్ర ఆగ్రహం వ్యక్తం చేస్తున్నారు.

గత కొన్ని రోజులుగా జవహర్ నగర్ మున్సిపల్ కార్పొరేషన్ పరిధిలో వీధి కుక్కలు స్వైర విహారం చేస్తూ ప్రజలను ఇబ్బందులకు గురి చేస్తున్నప్పటికీ పాలకులు, సంబంధిత అధికారులు పట్టించుకోవడం లెదని కాలనీ ప్రజలు ఆవేదన చెందుతున్నారు. బుధవారం ఉదయం మృతుని కుటుంబ సభ్యులు పలు రాజకీయ పార్టీ నాయకులు మున్సిపల్ కార్పొరేషన్ ముందు రోడ్డుపై బైఠాయించి ధర్నా నిర్వహించారు. మృతి చెందిన బాలుని కుటుంబానికి న్యాయం చేయాలని పలు రాజకీయ పార్టీలతో పాటు కొన్ని సంఘాలు, ప్రజలు, కాలనీవాసులు పాల్గొన్నారు.

## డీఎస్సీ పరీక్ష కేంద్రాల వద్ద 163 సెక్షన్

(మొదటి పేజీ తరువాయి)

పటిష్టమైన చర్యలు తీసుకుంటున్నట్లు తెలిపారు. ఈ నేపథ్యంలో వివిధ వర్గాల ప్రజలు, రాజకీయ పార్టీలు, వివిధ సంఘాల నాయకులు పోలీసులకు సహకరించాలని సూచించారు. అదేవిధంగా పరిక్ష సమయంలో ఎటువంటి ఆటంకాలు జరగకుండా ముందస్తు జాగ్రత్త చర్యల్లో భాగంగా 163 సెక్షన్ అమలు చేస్తున్నట్లు పోలీస్ కమీషనర్ తెలిపారు. పరీక్షా కేంద్రాల పరిసర ప్రాంతాలలో పెట్రోలింగ్ పార్టీలను నియమించినట్లు తెలిపారు.

ఎటువంటి అవాంఛనీయ సంఘటనలు జరగకుండా చూసేందుకు సంబంధిత నిఘాను నియమించి సమాచారం సేకరించేలా చర్యలు తీసుకున్నట్లు తెలిపారు. నిబంధనలు అతిక్రమిస్తే చట్టపరమైన చర్యలు తీసుకోవడం జరుగుతుందని తెలిపారు.

## అర్హులైన రైతులందరికీ నేడు రూ. లక్షలోపు రుణమాఫీ..

(మొదటి పేజీ తరువాయి)



ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడారు. జిల్లాలోని ఈ క్రింది రైతు వేదికల్లో కార్యక్రమాన్ని నిర్వహించనున్నారని పేర్కొన్నారు. వేములవాడ మండలం మారపాక, చందుర్తి, బోయినపల్లి మండలం కొదురుపాక, కోనరావుపేట మండలం నిజామాబాద్, వేములవాడ అర్బన్ మండలం హన్మాజీపేట, తంగళ్ళపల్లి మండలం తాడూరు, ముస్తాబాద్ మండలం బదనకల్, సిరిసిల్ల మున్సిపల్ పరిధిలోని చంద్రంపేట, ఎల్లారెడ్డిపేట మండలం బొప్పాపూర్, ఇల్లంతకుంట, వీర్నపల్లి, రుద్రంగి రైతు వేదికల్లో కార్యక్రమాన్ని చేపట్టనున్నామని వివరించారు. వ్యవసాయ శాఖ అధికారులు జిల్లాలోని రైతు వేదికలు, గ్రామపంచాయతీ భవనాల వద్ద రైతుల రుణ మాఫీ వివరాల జాబితా ప్రదర్శించాలని ఆదేశించారు. రుణమాఫీ పొందే రైతులు వారి గ్రామాల్లోని ఆయా ప్రదేశాల వద్ద జాబితా సరిచూసుకోవాలని కోరారు. రైతు వేదికల వద్ద కార్యక్రమాల నిర్వహణకు అన్ని ఏర్పాట్లు చేయాలని కలెక్టర్ సూచించారు. రైతు రుణమాఫీ పై ముఖ్యమంత్రి వీడియో కాన్ఫరెన్స్ ద్వారా సానుకూల స్పందన ఇచ్చారని జిల్లా వ్యవసాయ అధికారి భాస్కర్ తెలిపారు. రైతు వేదికల వద్ద నిర్వహించనున్న కార్యక్రమాలకు రైతులు, అధికారులు, ప్రజాప్రతినిధులు హాజరుకావాలని కోరారు. ఇక్కడ మండల వ్యవసాయ అధికారులు తదితరులు పాల్గొన్నారు.

## గంజాయి కేసులో ఆరు నెలలుగా తప్పించుకు తిరుగుతున్న నిందితుడి పట్టివేత

**-వివరాలు వెల్లడించిన వేములవాడ రూరల్ సర్కిల్ ఇన్స్పెక్టర్ శ్రీనివాస్**



**రాజన్న సిరిసిల్ల /వేములవాడ, జులై - 17 (అక్షరం న్యూస్):** రాజన్న సిరిసిల్ల జిల్లా వేములవాడ రూరల్ పోలీస్ స్టేషన్ పరిధిలో జనవరి 31 2024 సంవత్సరం రోజున గంజాయి తో పట్టుబడ్డ నలుగురు 1 చేపూరి సాయి కుమార్, 2 చిక్కుడు ప్రేమ్ కుమార్, 3 బాస రాజ్ కుమార్ మరియు 4 కీసరి రమేష్ లను విచారించగా మరో నలుగురు అమీర్, కాల్వ వెంకటేష్, పండుగు అభి, రవి ల వద్ద నుండి గంజాయి కొనుగోలు చేశామని తెలుపగా ఆ నలుగురిని విచారించగా వారందరికీ తోట అఖిల్ (తిమ్మాపూర్ గ్రామం చందుర్తి మండలం) గంజాయి ని సప్లై చేసేవాడని తెలిపారు. అందరిపై కేసు నమోదు చేసి అరెస్టు చేసి ఇదివరకే రిమాండ్ చేశామని అప్పటినుండి పరారీ లో వున్న తోట అఖిల్ ను బుధవారం రోజున అరెస్టు చేసి రిమాండ్ కి తరలించడం జరిగిందని వేములవాడ రూరల్ సర్కిల్ ఇన్స్పెక్టర్ శ్రీనివాస్ తెలిపారు.

## నర్సాపూర్‌లో ఘనంగా పీర్ల పండుగ ఉత్సవ సంబరాలు



**మెదక్, బ్యూరో, నర్సాపూర్, జూలై, 17( అక్షరం న్యూస్):** మెదక్ జిల్లా నర్సాపూర్ మండలంలోని ఘనంగా పీర్ల పండుగ ఉత్సవాలు జరుపుకున్నారు పీర్ల పండుగ ఉత్సవాల్లో పాల్గొన్న నర్సాపూర్ మున్సిపల్ చైర్మన్ అశోక్ గౌడ్ పాల్గొని పీర్లకు ప్రత్యేక ఫాతియాలు నిర్వహించారు పట్టణంలో 6వ 13వ మరియు 14వ వార్డులో గల పీర్ల పండుగ పీర్ల ఉత్సవాల్లో పాల్గొన్నారు ఈ కార్యక్రమంలో పాల్గొన్న వార్డ్ కౌన్సిలర్ సరిత ఆంజనేయులు గౌడ్ ముస్లిం మత పెద్దలు మీ స్కిన్ భాయ్ హాజీ ఇస్మాయిల్ వహీద్ ఖాన్ నాయకులు ఫైజాన్ సైఫ్ సానిటరీ ఇన్స్పెక్టర్ సల్ల మురళి వార్డ్ ఆఫీసర్స్ ఉదయ్ సందీప్ రాజు పరశురాం రెడ్డి పట్టణ ముస్లిం నాయకులు మైనారిటీ సోదరులు మున్సిపల్ సిబ్బంది గ్రామ ప్రజలు తదితరులు పాల్గొన్నారు.

## పురుగుల మందు తాగి యువతి ఆత్మహత్య



**జనగామ జిల్లా /రఘునాథపల్లి/( అక్షరం న్యూస్ ), జూలై 17:** పురుగుల మందు తాగి యువతి ఆత్మహత్య చేసుకున్న సంఘటన మండల కేంద్రంలో బుధవారం సాయంత్రం చోటు చేసుకుంది. స్థానికుల కథనం ప్రకారం.. మండల కేంద్రానికి చెందిన కూరాకుల లక్ష్మయ్య-రేణుక దంపతుల కుమార్తె కావ్య(24)కు రెండు సంవత్సరాల క్రితం స్టేషన్ ఘనాపూర్ మండలం నమిలిగొండకు చెందిన వ్యక్తితో వివాహమైంది, వివాహమైన రెండు నెలలకే భార్యభర్తల మధ్య గొడవ జరగడంతో కావ్య హన్మకొండ మహిళ పోలీస్ స్టేషన్ లో భర్తపై ఫిర్యాదు చేసి, అప్పటి నుండి రఘునాథపల్లిలోని తల్లిదండ్రుల వద్దనే ఉంటుంది. జీవితంపై విరక్తి చెందిన కావ్య ఇంట్లో ఎవరులేని సమయంలో పురుగుల మందు తాగి ఆత్మహత్యయత్నానికి పాల్పడింది. తల్లిదండ్రులు వచ్చి చూసేసరికిఅపస్మారక స్థితిలో పడి ఉంది. వెంటనే 108కు ఫోన్ చేయగా, రాకపోవడంతో ఆటోలో జనగామ జిల్లా ఆస్పత్రికి తరలించగా చికిత్స పొందుతూ మృతి చెందింది.

# ఆర్టీసీ ఖమ్మం డిపో నూతన డి.ఎం గా పి.దినేష్ కుమార్ బాధ్యతల స్వీకారం

**- పుష్పగుచ్ఛంతో స్వాగతం పలికిన ఎస్ డబ్ల్యూ ఎఫ్ ప్రతినిధులు**



**ఖమ్మం/తల్లాడ జూలై 17 (అక్షరంన్యూస్):** ఆర్టీసీ ఖమ్మం డిపో నూతన మేనేజర్ (డి.ఎం)గా పి.దినేష్ కుమార్ బుధవారం పదవీ బాధ్యతలు స్వీకరించారు. ఆర్టీసీ నిజామాబాద్ రీజినల్ మేనేజర్ కార్యాలయంలో అసిస్టెంట్ మేనేజర్ (ట్రాఫిక్) గా బాధ్యతలు నిర్వర్తిస్తూ డిపో మేనేజర్ గా పదోన్నతి పొంది బుధవారం మధ్యాహ్నం ఖమ్మం డిపో మేనేజర్ ఛాంబర్ లో నూతన డిపో మేనేజర్ గా పదవీ బాధ్యతలు స్వీకరించిన పి.దినేష్ కుమార్ ను ఆర్టీసీ స్టాఫ్ అండ్ వర్కర్స్ ఫెడరేషన్ (సిఐటియు అనుబంధం) ప్రతినిధులు మర్యాదపూర్వకంగా కలిసి ఆయనకు పుష్పగుచ్ఛం అందించి స్వాగతం పలికారు.తొలి ఏకాదశి పండుగ పర్వదినాన డిపో మేనేజర్ గా బాధ్యతలు స్వీకరించటం సంతోషదాయకమని వారి పదోన్నతి ఉద్యోగ ప్రస్థానం విజయవంతం కావాలని "ఆల్ ద బెస్ట్ సార్" అంటూ ఎస్ డబ్ల్యూ ఎఫ్ ప్రతినిధులు శుభాకాంక్షలు తెలియజేశారు.తనకు స్వాగతం పలికి శుభాకాంక్షలు తెలిపిన అందరికీ నూతన డిపో మేనేజర్ ధన్యవాదాలు తెలిపారు. ఈ కార్యక్రమంలో స్టాఫ్ అండ్ వర్కర్స్ ఫెడరేషన్ రాష్ట్ర ఉప ప్రధాన కార్యదర్శి గడ్డం లింగమూర్తి, ఉపాధ్యక్షులు ఎర్రంశెట్టి వెంకటేశ్వర్లు,ఖమ్మం డిపో కార్యదర్శి గుగ్గిళ్ళ రోశయ్య,సీనియర్ నాయకులు మిర్యాల వెంకటేశ్వర్లు,గడ్డం అయోధ్య,అనంతారం ఏసోబు,వికే రావు, గడ్డం వెంకయ్య ఆర్టీసీ ఉద్యోగుల పొదుపు మరియు పరపతి సహకార సంఘం (సిసిఎస్) ప్రతినిధి గుండు మాధవరావు తదితరులు పాల్గొన్నారు.

# సూక్ష్మ రూపం లో మోక్షం పొందుటకు శ్రీ రామ సత్యనారాయణ స్వామి వ్రతాలు

- 158 దంపతులతో సామూహిక సత్య నారాయణ స్వామి వ్రతాలు.
- 205 మంది దంపతులతో చండీ హోమాలు.
- శ్రీ కాళచక్ర యాగశాలను వేలాది భక్తుల సందర్శన.
- 15 మంది దంపతులతో పుత్ర కామేష్టి యాగం.



**నాగర్ కర్నూల్ జూలై 17(అక్షరం న్యూస్):** మానవ జన్మలో మోక్షము సూక్ష్మ రూపంలో పూజా కైంకర్యాలు చేసి ఈ జన్మ మోక్షము పొందుటకు శ్రీ రమా సహిత సత్యనారాయణ స్వామి వ్రతాలు ఆచరించిన వారికి పుణ్య ఫలితం దక్కుతుందని, బుధవారం ఈ ఆగశాల మంటపంలో ఏర్పాటు చేసిన సామూహిక సత్యనారాయణ స్వామి వ్రతాలలో 158 దంపతులతో ప్రత్యేకంగా శ్రీకృష్ణ పీఠాధిపతి శ్రీశ్రీశ్రీ కృష్ణ జ్యోతి స్వరూపానంద స్వామి వారి అమృత భాషణంతో వేద వేదమూర్తులైన బ్రాహ్మణాలచే కైంకర్యాక్రతువు శాస్త్రోక్తంగా నిర్వహించారు. సత్యనారాయణ స్వామి వ్రతకల్పని పంచ కథలతో స్వామివారి ప్రత్యేకంగా భా శనంచేశారు.వేద బ్రాహ్మణులచే పాల్గొన్న భక్తులందరికీ తీర్థ ప్రసాదాలు అందజేశారు. ఇహపర సాధనకు చండీ హోమం ఉత్తమమైనటువంటిదని,ఏడు వందల మంత్రాలతో కూడిన చండీ సప్తశతిని భక్తులచే సామూహిక హోమాలలో భాగంగా 205 దంపతులతో చండి హోమం నిర్వహించడం జరిగిందని శ్రీ కృష్ణ పీఠాధిపతి శ్రీ శ్రీ శ్రీ కృష్ణ జ్యోతి స్వరూపానంద స్వామీజీ అన్నారు.చండీ హోమం లోని సప్తశక్తి యొక్క అంతరార్ధాన్ని ఎంతో చక్కగా వివరించి,హోమం ఎలా చేసుకుంటే సంపూర్ణ ఫలితం ఉంటుంది అని విషయాన్ని భక్తులకు తెలిపి,వారి చేత చండీ హోమాలని ఆచరింపచేశారు. మార్కండేయ పురాణంలో చండీ హోమ విశిష్టతను తెలిపారని 13 అధ్యాయాలు 700 శ్లోకాలతో చండీ హోమం నిర్వహిస్తారన్నారు. దేశోపద్రవాలు శాంతించడానికి, గ్రహాల అనుకూలతకు, భయభీతులు పోవడానికి,శత్రు సంహారానికి,శత్రువులపై విజయం సాధించడానికి తదితరకారణాలతో అయుతచండి,అతిరుద్ర యాగాన్ని పురస్కరించుకుని ఈ యొక్క హోమాలని నిర్వహించడం జరిగింది.శ్రీలక్ష్మీ దేవికి ప్రీతికరమైనటువంటి శ్రీసూక్తం బీజమంత్రాలతో లక్ష్మీ హోమాన్ని ఇందులో భాగంగా ఆచరింపచేశారు.వీటిలో నవ చండీ యాగంచేస్తే వాజపేయం చేసినంత ఫలం వస్తుందన్నారు.నాగర్ కర్నూల్ జిల్లా కేంద్రంలోని ఓంనగర్ కాలనీలో ఈనెల 7నుండి 21 వరకు ప్రత్యేకంగా నిర్వహిస్తున్న శ్రీకృష్ణ కాలచక్రం అయుత చండీ,అతి రుద్రం,శ్రీ సీతారామ సామ్రాజ్య పట్టాభిషేకం 83వ విశ్వశాంతి మహాయాగ మహోత్సవంలో భాగంగా నిరంతరం జరుగుతున్నటువంటి యాగశాల కార్యక్రమాలను బ్రాహ్మణులు శాస్త్రోక్తంగా నిర్వహించారు.6రోజు శుక్రవారం నాడు ఉదయం గోపూజ,యాగశాల ప్రదక్షిణ మొదలు అత్యంత వైభవంగా వేద హోమాలు, చండీహో మాలు, రుద్రహోమాలు, రామాయణం భాగవత సుందరకాండ చతుర్వేద హోమాలు సామవేద యజుర్వేద,ఆధర్వణ,వేద ఋగ్వేద,ఋత్వికులు వేద మూర్తులైన బ్రాహ్మణులతో వేద మంత్రోచరణాల మధ్య వైభవంగా నిర్వహించారని శ్రీశ్రీశ్రీ కృష్ణ జ్యోతి స్వరూపానంద స్వామీజీ అన్నారు.అదేవిధంగా నిత్యము జరిగేటటువంటి సామూహిక హోమాలలో భాగంగా సంతాన ప్రాప్తికి పుత్ర కామేష్టి హోమాలు 15 మంది దంపతులతో నిర్వహించారు.సాయంత్రం ఎంతో వైభవంగా చండీ అమ్మవారిని పంచామృతాలతో అభిషేకం గావించి, మహిమాన్వితమైనటువంటి శ్రీచక్రాన్ని పంచామృత అభిషేకం,అర్చన చేసి, భక్తులయొక్క కలహాబాధలు పోయిధన,కనక,వస్తూ వాహనాలతో పుష్టిగా ఉండాలని,వారియొక్క కోరికలు ధర్మాంగా ఉండాలి అని సంకల్పం చేసి అమ్మవారికి విశేషమైనటువంటి లక్ష కుంకుమార్చన కార్యక్రమాన్ని అంగరంగ వైభవంగా నిర్వహించారు.పూజ అనంతరం బ్రాహ్మణులు భక్తులందరికీ వేద ఆశీర్వచనాలు,ప్రసాదాలు అందజేశారు.ఈప్రాంత భక్తులు హోమయాగల నిర్వహణకు ద్రవ్య,వస్తూ,ధన,సేవ రూపేనా సహకరించాలన్నారు.అతి రుద్ర,చండి, అన్నప్రసాదనికి,ఇతర హోమాలకు సహకరించిన దాతలకు,సేవాకర్తలకు యువత,పురుష,మహిళ భక్తులందరికీ స్వామివారి ఆశీర్వాద అనుగ్రహ భాషణం చేశారు.అన్న ప్రసాద వితరణ కార్యక్రమంలో ఈరోజు 9వేల మంది పైగా అన్న ప్రసాదం స్వీకరించారు.ఈనెల 18నగురువారం నాడు ఉదయం నవగ్రహ మరియు నక్షత్ర హోమాలు, పుత్ర కామేష్టి హోమాలు, సాయంత్రం 6 గంటలకు శ్రీకాళచక్రం లక్ష దీపోత్సవం సామూహిక లక్ష దీపారాధన ప్రత్యేకంగా భక్తులు మహిళలచే నిర్వహించినట్లు తెలిపారు. వేదమూర్తులైన బ్రాహ్మణులచే శాస్త్రోక్తంగా వేద మంత్ర చరణల మధ్య నిర్వహిస్తున్నట్లు తెలిపారు.ఈ కార్యక్రమంలలో భక్తులు భక్తిశ్రద్ధలతో అధిక సంఖ్యలో పాల్గొని స్వామివారి కృపా కటాక్షాలు పొందాలని ఆయన అన్నారు.

# గ్రీన్ ఫీల్డ్ హైవే ఎంట్రీ ఎగ్జిట్‌పై అధికారులతో మంత్రి తుమ్మల సమీక్ష



**ఖమ్మం/ తల్లాడ జూలై 17( అక్షరంన్యూస్):** నేషనల్ హైవే అథారిటీ ఆఫ్ ఇండియా ప్రాజెక్ట్ డైరెక్టర్ దుర్గా ప్రసాద్ ఇతర అధికారులతో డిజైన్స్ పై చర్చ రాష్ట్ర వ్యవసాయ శాఖ మంత్రి తుమ్మల నాగేశ్వరరావు కు రెండు డిజైన్లు సమర్పించిన అధికారులు. రైతులు నష్టపోకుండా తక్కువ భూసేకరణ ఉండే డిజైన్ పరిశీలించి ఆ డిజైన్ ఆమోదించాల్సింది గా ఉన్నతాధికారులకు సూచన చేసిన మంత్రి. త్వరగా భూ సేకరణ చేసి నేషనల్ హైవే అధికారులకు అప్పగించాల్సింది గా జిల్లా కలెక్టర్ కు సూచన చేసిన మంత్రి తుమ్మల. ధంసలాపురం హైవే ఎంట్రీ ఎక్సిట్ డిజైన్స్ త్వరగా ఆమోదింపచేసి ఖమ్మం దేవరపల్లి హైవే మిగిలిన పనులు పూర్తయ్యే లోపు ధంసలాపురం బ్రిడ్జి ఎంట్రీ ఎక్సిట్ పనులు త్వరగా పూర్తి చేసే విధంగా చర్యలు తీసుకోవాలని ఎన్. ఎచ్. ఏ. ఐ అధికారులకు ఆదేశాలు జారీ చేశారు.ముదిగొండ టూ వెంకటగిరి మధ్య బ్లాక్ స్పాట్స్ ఉన్నందున నాలుగు లైన్ల రహదారిగా విస్తరించి స్టేట్ హైవే కు అప్పగించాల్సిందిగా రీజనల్ ఆఫీసర్ నేషనల్ హైవే అథారిటీ ఆఫ్ ఇండియా హైదరాబాద్ కు చెందిన రజాక్ కు లేఖ రాసిన మంత్రి తుమ్మల నాగేశ్వరావు.

# తెలంగాణ రాష్ట్ర హస్తకళల అభివృద్ధి కార్పొరేషన్ చైర్మన్‌గా నాయుడు సత్యనారాయణ







**ఖమ్మం/ వైరా జూలై 17 (అక్షరంన్యూస్):** వైరా కు చెందిన సీనియర్ కాంగ్రెస్ పార్టీ నాయకులు నాయుడు సత్యనారాయణ హైదరాబాద్ లో తెలంగాణ రాష్ట్ర హస్తకళల అభివృద్ధి కార్పొరేషన్ చైర్మన్ గా ఆయన చాంబర్లో పదవీ బాధ్యతలు చేపట్టారు. నాయిడు సత్యనారాయణ పదవి బాధ్యతల మహెూత్సవం కార్యక్రమంలో వైరా శాసన సభ్యులుమాలోతు రాందాస్ నాయక్ ఖమ్మం జిల్లా కాంగ్రెస్ కమిటీ అధ్యక్షుడు పువ్వాళ దుర్గా ప్రసాద్ పాల్గొని మాట్లాడుతూ అనేక సంవత్సరాలుగా కాంగ్రెస్ పార్టీలో సీనియర్ నాయకుడుగా ఉంటూ పార్టీకి సేవలు అందించిన నాయుడు సత్యనారాయణకు పదవి లభించడం హర్షిస్తున్నామని తెలిపారు. నిజమైన కార్యకర్తలకు ఎల్లప్పుడూ కాంగ్రెస్ పార్టీ గుర్తుంచుకుంటుందని తద్వారా పదవి లభించిందని అన్నారు. ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ప్రభుత్వంలో ఉప ముఖ్యమంత్రి మల్లు భట్టి విక్రమార్క ఆశీస్సులతో తెలంగాణ రాష్ట్ర హస్తకళల అభివృద్ధి కార్పొరేషన్ చైర్మన్ గా నియమించారని పదవీ బాధ్యతలు స్వీకరించిన నాయుడు సత్యనారాయణ ను పార్టీ నాయకులు అభిమానులు కుటుంబ సభ్యులు పుష్పాగుచం ఇచ్చి ఘనంగా శాలువాతో సత్కరించారు. కార్యక్రమంలోవైరా సహకార సంఘం అధ్యక్షుడు బొర్రా రాజశేఖర్, వైరా పురపాలక సంఘం అధ్యక్షుడు సూతకాని జైపాల్, వైరా, కొణిజర్ల, ఏన్కూర్ మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు శీలం వెంకటనర్సిరెడ్డి వడ్డే నారాయణరావు స్వర్ణ నరేందర్ వైరా పట్టణ కాంగ్రెస్ అధ్యక్షుడు ఎదునూరి సీతారాములురాష్ట్ర కిసాన్ ఖేతు మజ్దూర్ ఉపాధ్యక్షులు దాసరి దానియేలు, కొప్పు రావూరి శబరి పమ్మి అశోక్ రాంపుడి రోశయ్య బొళ్ళ గంగారావుపల్లపు కొండలు, మాదినేని లక్ష్మణరావు పోలూరి సైదులు కన్నెగంటి నగేష్ తదితరులు పాల్గొన్నారు.

# మంగాపూర్‌లో ఘనంగా పీర్ల పండుగ సంబరాలు

**మెదక్, బ్యూరో, హత్నూర, జూలై, 17**
**( అక్షరం న్యూస్ ):**



సంగారెడ్డి జిల్లా హత్నూర మండలంలోని దౌల్తాబాద్ మంగాపూర్ మండలంలోని వివిధ గ్రామాలలో ఘనంగా పీర్ల పండుగ సంబరాలు జరుపుకున్నారు. కుల మాతాల అతీతంగా జరుపుకునే పండుగ అది పీర్ల మొహరం పండుగ ఈ సందర్భంగా గ్రామస్తులు భక్తులు మాట్లాడుతూ శత్రువులతో పోరాడి ప్రాణాలు అర్పించిన ముస్లిం వీరుల త్యాగానికి ప్రతీకగా మొహరం పండుగ ముందున ముస్లిం లు ఉపవాసాలు దీక్షలు నిర్వహిస్తారు దూద్ పీర్లు లాల్ సాహెబ్, హసేన్ హుస్సేన్ పీర్లను ఊద్ పొగలతో డప్పు మేతలతో కొబ్బరికాయ కొట్టి ఎత్తుకొని డప్పుల మోతల నడుమ అసైదుల అసైదుల అంటూ నినాదాలు చేసుకుంటూ ఆటల పాటలతో దూల దూల ఆటలు ఆడి గ్రామంలో చుట్టూ తిప్పుతూ ప్రతి సంవత్సరం దౌల్తాబాద్ మేళాలో పీర్లు వెళ్తాయని పీర్ల నిర్వహణ తెలిపారు. ఈ కార్యక్రమంలో పాల్గొన్న గ్రామ ప్రజలు భక్తులు తదితరులు పాల్గొన్నారు.

## ముస్తాబాద్ నూతన ఎస్ఐగా గణేష్ బాధ్యతల స్వీకరణ



**రాజన్న సిరిసిల్ల /ముస్తాబాద్ /జులై -17(అక్షరం న్యూస్ ):** ముస్తాబాద్ పోలీస్ స్టేషన్ ఎస్ ఐ గా సి హెచ్. గణేష్ బుధవారం బాధ్యతలు స్వీకరించారు.ఈ సందర్భంగా ఎస్ఐ మాట్లాడుతూ ఇప్పటి దాక ఇక్కడ పనిచేసిన ఎస్ ఐ శేఖర్ రెడ్డి కరీంనగర్ బదిలీ పై వెళ్లగా కామారెడ్డి జిల్లా దోమకొండ పోలీస్ స్టేషన్ నుండి బదిలీ పై వచ్చినట్లు తెలిపారు శాంతిభద్రతల పరిరక్షణకు ప్రజలు సహకరించాలని కోరారు అసాంఘిక కార్యక్రమా లు, జూదం, అక్రమ మద్యం తదితర వాటిపై ప్రత్యేక దృష్టి సారిస్తామన్నారు శాంతి భద్రతలకు వివాదం కలిగిస్తే ఎంతటి వారైనా తగిన చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు, పోలీసు సిబ్బంది నూతన ఎస్ఐకి శుభాకాంక్షలు తెలిపారు.

## ఘనంగా తొలి ఏకాదశి పూజలు



**రాజన్న సిరిసిల్ల /ముస్తాబాద్ /జులై -17(అక్షరం న్యూస్ ):** హిందూ సంప్రదాయం ప్రకారం ఆషాడశుద్ధ ఏకాదశి(తొలిఏకాదశి) పురస్కరించుకొని ముస్తాబాద్ మండల కేంద్రం తో పాటు మండలంలోని పలు గ్రామ ల్లో ఆలయాలన్నీ భక్తులతో కిటకిటలాడాయి. తెల్లవారు జామునే తల స్నానమాచరించిన భక్తులు కుటుంబ సమేతంగా దైవదర్శనం చేసుకున్నారు.వేదబ్రహ్మణులు ఆశీర్వచనం చేసి తీర్థ ప్రసాదాలు పంపిణీచేశారు తొలి ఏకాదశి సందర్భంగా మద్దికుంట శ్రీ వేణుగోపాల స్వామి దేవాలయంలో శ్రీ సత్యనారాయణ స్వామి వ్రతం ఆచరించారు.మండలంలోని అన్ని గామాల్లో ప్రజ లు పిండివంటలు చేసుకొని సహపంక్తి భోజనాలు చేశారు.

## భక్తిశ్రద్ధలతో మొహర్రం వేడుకలు

**రాజన్న సిరిసిల్ల /ముస్తాబాద్ /జులై -17(అక్షరం న్యూస్ ):** ముస్తాబాద్ మండల పరిధిలో వివిధ గ్రామాలలో కుల మతాలకు అతీతంగా ముస్లింలు, హిందువులు మొహర్రం వేడుకలను భక్తిశ్రద్ధలతో ఘనంగాజరుపుకున్నారు.పీర్లచావిడి దగ్గర కోలువుదీరిన పీర్లను సందర్శించిన భక్తులకు చక్కెర, పాలతో తయారు చేసిన పానకాన్ని అలాగే ప్రసాదాలను పంచిపెట్టారు. చాదార్లను ముజావర్లకు సమర్పించి దట్టీలు కట్టి, ఊదుబెల్లంతో పీర్లకు అలంకరించి మొక్కులు తీర్చుకున్నారు.ఆయా గ్రామాలలో పీర్లను వీధుల్లో ఊరేగించారు. అంతకంటే ముందు పీర్ల చావిడి ముందు అలయ్‌లో అగ్ని గుండం రాజేసి దానిచుట్టూ అలయ్ ఆడుతూ ఉత్సాహంగా గడిపారు. భక్తులకు మొహర్రం యొక్క విశిష్టతను వివరించారు. ముస్లిం యువకులు, పెద్దలు ఉపవాస దీక్ష చేశారు. ఊరేగింపు అనంతరం పీర్లను నిమజ్జనం చేశారు.

